keratam.in www.digital.keratam.in

కెరటం

శనివారం, 13 మే 2023 పేజీలు 08

చుంచుపల్లి మండలంలో

## జెడ్పీ సీఈవో విస్తృత పర్యటన



3

# ఈ నెల 18న

# బీసీల గోష బిజెపి భరోసా

- బీసీ మహా సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి
- హాజరుకానున్న ఐదుగురు కేంద్ర మంత్రులు, ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు డా.లక్ష్మణ్
- బిజెపి ద్వారానే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం
- తొమ్మిదేండ్లుగా బీసీ గోస పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం
- ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరావు గౌడ్
- జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా విస్తృతస్థాయి సమావేశం



**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 18న బీసీల గోష బిజెపి భరోసా హైదరాబాద్ నాగోల్‌లోని శుభం ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నారని, బీసీ మహా సమ్మేళన కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని, ఈ సమ్మేళనానికి ఐదుగురు కేంద్ర మంత్రులు, ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు డా.లక్ష్మణ్ హాజరుకానున్నారని, బిజెపి ద్వారానే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని, తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ గోస పట్టించుకోకుండా మోసం చేస్తోందని ఓబీసీ మోర్చా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరావు గౌడ్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లిలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరావు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సమావేశంలో నాగేశ్వరావు గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న నాగోల్ శుభం కన్వెన్షన్‌లో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే బీసీల గోష బిజెపి భరోసా బీసీ మహా సమ్మేళనం కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి పెద్ద ఎత్తున ఓబీసీలు, సంచార జాతులు అంతా కలిసికట్టుగా తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐదుగురు కేంద్ర మంత్రులు, ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు గౌరవ ఎంపీ, డాక్టర్ కోవ లక్ష్మణ్ హాజరైతారని తెలియజేశారు.

తొమ్మిది సంవత్సరాల కాలంలో ఓబీసీలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా, తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు ,నియామకాలు, ఇంటికి ఒక ఉద్యోగం దేవుడి అడుగు కానీ ఏ ఒక్క వాగ్దానం కూడా అమలుపరచకుండా గద్దెనెక్కా అని నేను చెప్పిందే వేదం, పాడిందే పాట అన్న సందాగా ఈరోజు కేసీఆర్ పాలనలో బీసీ కులవృత్తులు ఆగమయా ఆని, కార్పొరేషన్కు నిధులు లేకపోగా, బీసీ విద్యార్థులు చదువులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోగా, బీసీ విద్యార్థుల కోసం ఈ తొమ్మిదేళ్లలో అణిచి వేయబడి ఈనాటి కూడా ఓబీసీ వర్గాలను గుర్తించకుండా, వారిని ఓటు వేయటం కోసం తప్ప, వారికి రావాల్సిన రాజ్యాధికారి ఫలాలు తమాషా ప్రకారం వారికి దక్కకుండా చేసిన ఈ ప్రభుత్వం గద్దె దిగటం ఖాయం.

ఈరోజు బిజెపి బీసీలను గుర్తించి అగ్ర తాంబూలం ఇచ్చి తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏ ఒక్క పార్టీ ఇవ్వని గౌరవం బిజెపి ద్వారా సాధ్యపడిందని, బిజెపి ద్వారానే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని, తెలంగాణ ప్రభుత్వం బీసీ యువకులకు సబ్సిడీపై రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ అసెంబ్లీ కన్వీనర్ నరేంద్రబాబు, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు జి రవి గౌడ్, జిల్లా సెక్రటరీలు జటంగి కృష్ణ, చెన్నకేశవ, దుర్గారావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, రాంబాబు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రంలోని అభివృద్ధి సంక్షేమ పథకాలు

## దేశానికే ఆదర్శం..

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్**

**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ గారు అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వం అగ్రగామిగా ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారు అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు రైతు బీమా ఇస్తున్నారని అన్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తుంది అన్నారు. తెలంగాణ సర్కార్ కార్పొరేటర్ దావకానాలకు దీటుగా వైద్యశాలలను తీర్చిదిద్ది పేదలకు వైద్య సేవలను అందిస్తున్నదని కెసిఆర్ కిట్టు ద్వారా మగ బిడ్డ జన్మిస్తే రూ.12000, ఆడబిడ్డ జన్మిస్తే రూ.13000 అందిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సంకల్పంతో మిషన్ భగీరథ పథకాన్ని ఏర్పాటు చేసి విజయవంతం అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని, అలా అందించిన ప్రభుత్వ సహకారంతో 30 రకాల వివిధ వ్యాపారాలు చేసుకొని ఎదగాలనే సంకల్పంతో తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది అన్నారు.



3

కొత్తగూడెం ఏరియాని

## సందర్శించిన సింగరేణి జిఎం, సిపిపి

## ఓబిసిలు అణగదొక్కబడుతున్నారు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో సహా అన్ని రంగాల్లో వెనకబాటే
- ఓబీసీలు హక్కుల కోసం ఉద్యమించక తప్పదు
- ఓబిసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి
- కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



2

# ఓబిసిలు అణగదొక్కబడుతున్నారు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో సహా అన్ని రంగాల్లో వెనకబాటే
- ఓబీసీలు హక్కుల కోసం ఉద్యమించక తప్పదు
- ఓబీసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి
- కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న



**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**

ఓబిసిలు అణగదొక్కబడుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో సహా అన్ని రంగాల్లో వెనకబాటే ఉన్నారని, ఓబీసీలు వారి హక్కుల కోసం ఉద్యమించక తప్పదని, ఓబీసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవిపల్లిలో ఏర్పాటు చేసిన మహిళా కార్యకర్తల సమావేశంలో దేవి ప్రసన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 55% ఉన్నటువంటి ఓబీసీలు బీసీ నాయకుడు దేశానికి ప్రధాని అవుతే మోడీ సారథ్యంలో దేశం అభివృద్ధి పథంలో పోతుందనుకుంటే అట్టడుగుకి పోయి అన్ని ప్రైవేటీకరణ అవుతున్నాయని, ముఖ్యంగా ఓబీసీల గురించి చర్చించుకుంటే ఓబీసీల రాజకీయ సామాజిక అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలో 50% రిజర్వేషన్ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు కూడా అన్ని రంగాలలో అవకాశాలు దక్కాలి బీసీ కార్పొరేషన్ రుణాలు నామ మాత్రమే అయిపోయినాయని, ఎన్నికల ముందు సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటిస్తూనే ఉంటారు కానీ నాలుగు సంవత్సరాలు గడుస్తున్న కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం పాపం మరచిపోతారని విమర్శించారు. దరఖాస్తులు చేసుకోవడానికి లక్షల మంది ఎదురుచూస్తూ ఉంటారని, ఇది పాలకుల వైఖరి చెప్పుకోవాలంటే ఓబీసీలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించాలి లేకపోతే ఓబీసీలు తమ హక్కుల కోసం ఉద్యమించక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, పాల్వంచ మహిళా కాంగ్రెస్ శారద, లక్ష్మీదేవి పల్లి మండల మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు గ్రహీత

# కూసన వీరభద్రంకి ఘన సన్మానం

**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**



కేజీఎం ఏరియా స్టోర్స్ నందు శ్రమశక్తి అవార్డు తెలంగాణ ప్రభుత్వంతో పొందినటువంటి కూసన వీరభద్రంకి ఏరియా స్టోర్ సిబ్బంది, అధికారులు, డిఎల్ఆర్ కార్మికులు ఘనంగా శాల్వ పూలమాలలతో సన్మానించడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏరియా స్టోర్స్ హెచ్ ఓ డి ప్రకాష్ రావు, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఎస్ సి శ్రీనివాస్, ఇంజనీర్ ఎశశ్వి హాజరైనారు. హెచ్ఓడి ప్రకాష్ రావు మాట్లాడుతూ కూసన వీరభద్రం కార్మికులకు చేసిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శ్రమశక్తి అవార్డుకు ఎంపిక చేయడం కొత్తగూడెం ఏరియాకు గర్వ కారణం అని, వారు ఇంకా కార్మికులకు మరిన్ని సేవలందించి అందరి ఆదర అభిమానాలను పొందాలని వారి సేవలను కొనియాడారు. టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కూసన వీరభద్రం 32 సంవత్సరాల నుండి యూనియన్‌లో వివిధ హోదాలలో కార్మిక వర్గ సమస్యల పరిస్కారం కొరకు అనేక పోరాటాలు చేసి పోలీస్ నిర్బంధాలను ఎదుర్కొని కార్మికుల కోసం జైలు జీవితం అనుభవించడం జరిగిందన్నారు. వీరభద్రం అన్నకు శ్రమ శక్తి అవార్డు రావడం టిబిజికెఎస్ యూనియన్‌కు దక్కిన గౌరవమని కొనియాడినారు. సీనియర్ ఫిట్టర్ ఆర్. సాంబమూర్తి ఈ సన్మాన కార్యక్రమానికి వాఖ్యాతగా వ్యవహరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ హెచ్ఓడి ప్రకాష్ రావు, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఎస్ఈ శ్రీనివాస్, ఇంజనీర్ ఎశశ్వి,ఏరియా స్టోర్ పిట్ సెక్రటరీ నటరాజ్, పీవీకే 5పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబెర్ గుండా రాజాలింగు, క్లర్క్ శ్రీనివాస్, నరేందర్, కమల్, లిఖిత్, వినయ్, నాగేశ్వరావు, రామకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.









## జిల్లా నూతన దివ్యాంగ సంక్షేమ శాఖ అధికారికి ఘన స్వాగతం పలికిన టీవీపీఎస్ సభ్యులు

**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దివ్యాంగ సంక్షేమ శాఖ అధికారిగా నూతనంగా నియమితులైన సబితను తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండపునేని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సుమారు 25వేల మంది దివ్యాంగులు విద్య, వైద్యం, ఉపాధిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. జిల్లా సంక్షేమ అధికారి సబిత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపిద్దామని, ఆ విధంగా ప్రతి దివ్యాం గులకు, వృద్ధులకు, మహిళలకు, హిజ్రాలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. తనకు స్వాగతాన్ని పలికిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజెఏసి జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, జూలూరుపాడు మండల అధ్యక్షులు సున్నం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు కొత్తగూడెంలో పర్యటించనున్న డా.గడల శ్రీనివాసరావు

**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**



నేడు, రేపు రెండు రోజుల పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల శ్రీనివాసరావు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కొత్తగూడెం, సుజాతనగర్ పాల్వంచ మండలాలలో పలు కార్యక్రమాలకు, వివాహ వేడుకలకు హాజరవుతారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పరిసర ప్రాంతాలలోని పాల్వంచ, సుజాతనగర్, మండలాలలో డా.గడల శ్రీనివాసరావు ఈ నెల 13,14 తేదీలలో పర్యటించనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పాల్వంచ మండలం, కరకవాగు గ్రామం, శ్రీ పెద్దమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవ వేడుకలకు హాజరవుతారు. అనంతరం పాల్వంచలోని అయ్యప్ప నగర్‌లోని నూతన జనహిత కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. వీటితో పాటు సీతంపేట బంజర, కొత్తగూడెం పరిసరాల్లో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. ఇంకా ఇటీవల ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పలువురు ప్రముఖులను పరామర్శిస్తారు.

## డా.గడల శ్రీనివాసరావు పర్యటన

# విజయవంతం చేయాలి

**ట్రస్ట్ కో. ఆర్డినేటర్ మోదుగు.జోగారావు**

**శామ్, మే 12(కెరటం ప్రతినిధి)**



నేడు రేపు రెండు రోజు పాటు డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. గడల.శ్రీనివాసరావు సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచ మండలాలలో పలు వివాహా శు భకార్యాలు, పలువురిని పర్మార్శలు, ఆలయాలలో పూజ కార్యక్రమాలలో పాలుగొంటారు. జి.యస్.ఆర్. ట్రస్ట్ అభిమానులు,శ్రేణులు, శ్రేయోభిలాషులు,ట్రస్ట్ యువ సేనా అధికసంఖ్యలో పాల్గొని రెండు రోజుల పర్యటనను విజయవంతం చేయాలని ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు కొరినారు.

## చుంచుపల్లి మండలంలో

# జెడ్పీ సీఈవో విస్తృత పర్యటన

శామ్, మే 12(కెరటం ప్రతినిధి)

ఫ్రైడే ఫ్రైడేలో భాగంగా జెడ్పీ సీఈవో, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారిణి మెరుగు విద్యాలత శ/క్రవారం రుద్రంపూర్, గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీలను పర్యటించుట జరిగినది. గౌతమ్‌పూర్ గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయుట, గోవర్ధనగిరి బయోగ్యాస్ ప్లాంట్ యూనిట్ కొరకు స్థల పరిశీలన చేశారు. అదేవిధంగా డంప్ షెడ్ నందు సిగ్రిగేషన్ జరుగు విధానం సేంద్రీయ ఎరువు తయారు చేయు విధానం పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. తదుపరి రుద్రంపూర్ గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి నర్సరీలో కోతుల వల్ల చినిగిపోయిన



షేడ్ నెట్ సరి చేయాలి అని, విత్తనాలు మొలకెత్తని బ్యాగులలలో కొత్త విత్తనాలు ఏర్పాటు చేయాలి



అని సూచించడం జరిగినది. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరికీ కూడా గ్రామపంచాయతీలో రెండు రెట్రోఫీట్లు, ఇంకుడు గుంతలు, మిగిలిపోయిన మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకులు పూర్తి చేయాలని తెలియజేయడం జరిగినది. క్రీడా ప్రాంగణాలు మరియు పల్లె ప్రకృతి వనాలలో బుష్ క్లియరెన్స్ చేయాలి అని తడి పొడి చెత్తలను ప్రతిరోజు వేరు చేయాలి అని స్మశాన వాటిక నందు నీటి, విద్యుత్ సౌకర్యం కల్పించాలి అని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఎంపీడీవో ఎం.మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు

### కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్

శామ్, మే 12(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం అశోక్ నగర్ కాలనీకి చెందిన తైక్వాండో జాతీయ క్రీడాకారిణి ఇనగాల సాయి పూజిత 10వ తరగతిలో 9.5 జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన సందర్భంగా సాయి పూజిత తండ్రి జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనగాల మొగిలి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్‌ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, కొత్తగూడెం రెండో టౌన్ సిఐ యల్.రాజు సాయి పూజితకు స్వీట్ తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ బాల, బాలికలు యువతి, యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి క్రీడల్లో రానిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రీడలకు ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తోంది దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సాయి పూజిత ఉన్నత చదువులు చదువుకుంటూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తైక్వాండోలో కూడా ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనగాల మొగిలి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, కొత్తగూడెం నేతాజీ వ్యాయామశాల కోచ్ కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియాని సందర్శించిన సింగరేణి జిఎం, సిపిపి

శామ్, మే 12(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియా పరిధిలోని జిఎం కార్యాలయము నందు ఈ రోజు అనగా తేదీ 12.05.2023 శుక్రవారం నాడు జిఎం, సిపిపి సిహెచ్.నరసింహా రావు, జిఎం సిహెచ్‌పి స్వామి నాయుడు పర్యటించారు. ఈ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ జిఎం, సిపిపి సిహెచ్.నరసింహా రావు, జిఎం సిహెచ్‌పి స్వామి నాయుడు ప్రతిపాధిత వికేఓసి విస్తరణ పనుల గురించి, జికేఓసియ సిహెచ్‌పి, ప్రతిపాదిత విజేఓసి విస్తరణ లో భాగముగా ఏరియా స్టోర్స్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ తరలింపు, వికేఓసి ద్వారా ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా కోసం నిర్మించే వికేఓసిలనిర్మాణం గురించి సుధీర్ఘముగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్, జిఎం, సిపిపి సిహెచ్. నరసింహా రావు, జిఎం సిహెచ్‌పి స్వామి నాయుడు, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, వికేఓసి పిఓ శ్రీరమేష్, పిఈ కరీముల్లా, సర్వేయర్ నాగరాజు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణా రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

